# పంచవర్ష ప్రణాళికలు

నిర్ణీత కాల వ్యవధిలో, నిర్దేశించిన లక్ష్యాలను సాధించడానికి ఏర్పరిచే ప్రక్రియనే ప్రణాళిక అంటారు. లేదా ఆర్థిక వ్యవస్థలోని కార్యకలాపాలను నిర్దేశించిన లక్ష్యాల వైపుకు ఒక క్రమంలో నడవడాన్ని ప్రణాళిక అంటారు.

వివిధ పెట్టుబడుల మార్గాంతరాలకు ఆర్థిక వనరుల కేటాయింపుకు సంబంధించిన ప్రణాళికను 'ఆర్థిక ప్రణాళిక' అంటారు. భారతదేశంలో ఆర్థిక ప్రణాళికలను అనుసరిస్తున్నారు.

ప్రపంచంలోనే మొట్టమొదటగా USSR ప్రణాళికలను అమలుచేయడం జరిగింది. USSRను ఆదర్శంగా తీసుకుని భారతదేశం ప్రణాళిక రచన ఏర్పరచుకున్నది. భారతదేశంలో మొదటగా ప్రణాళికలపై అవగాహన కల్పిస్తూ 'Planned Economy for India' అనే గ్రంథాన్ని 1934లో మోక్షగుండం విశ్వేశ్వరయ్య రచించాడు. ఇతన్ని ప్రణాళికల పితామహుడు అంటారు. అయితే భారతదేశానికి ఒక ప్రణాళిక సంఘం కావాలని లాహోర్ భారత జాతీయ కాంగ్రెస్ సమావేశంలో సుభాష్ చంద్రబోస్ పేర్కొనడం జరిగింది.

## 1947కు పూర్వం భారతదేశంలో ప్రణాళికలు (Paper Plans)

స్వాతంత్ర్యానికి పూర్వమే ప్రణాళికల అవసరాన్ని గుర్తించడం జరిగింది. ఆ దిశలోనే 1934లో మోక్షగుండం విశ్వేశ్వరయ్య, భారత ఆర్థికాభివృద్ధికి 10 సంవత్సరాల కాలాన్ని దృష్టిలో ఉంచుకొని 'Planned Economy for India' అనే గ్రంథాన్ని రచించారు. 1943లో బొంబాయికి చెందిన ఎనిమిదిమంది పారిశ్రామికవేత్తలు 'A Plan for Economic Development of India'ని తయారుచేశారు. దీన్నే 'Bombay Plan' అంటారు. దీన్నే 'Tata-Birla Plan' అంటారు. ఈ ప్రణాళికలో మౌలిక పరిశ్రమలకు ప్రాధాన్యత నిచ్చారు. పదివేల కోట్ల రూపాయలతో 15 సంవత్సరాల్లో తలసరి ఆదాయాన్ని రెట్టింపు చేయాలనేది ఈ ప్రణాళిక లక్ష్యంగా తీసుకుంది. 1943-44 కాలంలో Indian Labour Federationకు చెందిన ఎం.ఎన్. రాయ్ ప్రజా ప్రణాళిక (People's Plan)ను రూపొందించారు. ఈ ప్రణాళికలో వ్యవసాయం, వినియోగ వస్తు పరిశ్రమలకు ప్రాధాన్యతనిచ్చారు. బాంబే ప్రణాళిక పెట్టుబడిదారి లక్షణాలతోను, ప్రజాప్రణాళిక సామ్యవాద లక్షణాలతో కూడి ఉన్నాయి. 1944లో శ్రీమన్నారాయణ అగర్వాల్ మహాత్మాగాంధీ సిద్ధాంతాలతో 'గాంధీ ప్రణాళిక' (Gandian Plan)ను రూపొందించారు. ఈ ప్రణాళికలో వ్యవసాయం, చిన్నతరహా పరిశ్రమలకు అధిక ప్రాధాన్యతనిచ్చింది. ఈ ప్రణాళిక లక్షణాలు గ్రామీణ స్వయంసమృద్ధి, వికేంద్రీకరణ. అయితే పై ప్రణాళికల్లో ఏదీ కూడా అమలు కాలేదు. అందుకే వీటినే Paper Plans అంటారు. జయప్రకాశ్ నారాయణ్ 1950 జనవరిలో 'సర్వోదయ ప్రణాళిక'ను రూపొందించారు. దీన్ని ప్రభుత్వం ఆమోదించలేదు. కాని ఈ ప్రణాళికలోని మౌలిక అంశాలను భారత ప్రభుత్వం ప్రణాళికలకు స్వీకరించడం జరిగింది.

1944లో ఆర్థిక వ్యవస్థకు అవసరమైన స్వల్పకాలిక, దీర్ఘకాలిక ప్రణాళికలను తయారుచేయడానికి బ్రిటిష్

SAKSHI

ప్రభుత్వం 'ప్రణాళిక, అభివృద్ధి శాఖ' (Department of Planning and Development)ను ఎ.దళాళ్ అధ్యక్షతన ఏర్పాటు చేసింది. ఈ శాఖ రెండో ప్రపంచ యుద్ధానంతరం చిన్నాభిన్నమైన భారత ఆర్థిక వ్యవస్థకు స్వస్థత చేకూర్చేందుకు స్వల్పకాలిక ప్రణాళికలతో పాటు, దీర్ఘకాలిక ప్రణాళికలను తయారుచేసింది.

1946లో 'ప్రణాళిక సలహా బోర్డు' (Planning Advisory Board)ను ఏర్పాటు చేశారు. దీనికి అధ్యక్షుడిగా జవహర్‌లాల్ నెహ్రూ, ఉపాధ్యక్షుడిగా గుల్జారీలాల్ నందా, కార్యదర్శిగా కృష్ణమాచారిని నియమించడం జరిగింది.

## ప్రణాళిక సంఘం:

స్వాతంత్ర్యానంతరం కేంద్ర కేబినెట్ తీర్మానం ద్వారా మార్చి 15, 1950లో ప్రణాళిక సంఘాన్ని ఏర్పాటు చేశారు. ఇది రాజ్యాంగేతర, శాసనేతర, చట్టబద్ధం కాని సంస్థ. ఇది కేంద్ర ప్రభుత్వానికి కేవలం సలహా సంస్థ. ప్రణాళిక సంఘానికి చైర్మన్‌గా ప్రధానమంత్రి వ్యవహరిస్తారు. పరిపాలనా సౌలభ్యం కోసం, కార్యనిర్వహణ కోసం ప్రణాళికా సంఘంలో క్రియాశీలకంగా పనిచేసే ఒక ఉపాధ్యక్షుడు (Deputy Chairman) ఉంటారు. ఇతనికి కేబినెట్ హోదా ఉంటుంది.

భారతదేశంలో మొట్టమొదటి ప్రణాళిక సంఘం చైర్మన్ అప్పటి ప్రధానమంత్రి జవహర్‌లాల్ నెహ్రూ కాగా, ప్రస్తుత చైర్మన్ డా. మన్మోహన్‌సింగ్. మొదటి ప్రణాళిక సంఘానికి, డిప్యూటీ చైర్మన్ గుల్జారీలాల్ నందా కాగా ప్రస్తుతం మాంటెక్ సింగ్ అహ్లూవాలియా.

ప్రణాళిక సంఘం దేశంలో లభించే వనరులను అంచనా వేసి వాటిని సమర్థవంతంగా, సంతులనంగా ఉపయోగించడం కోసం అవసరమైన ప్రణాళికలను తయారుచేసి దాని ముసాయిదాను ఆమోదం కోసం కేంద్ర కేబినెట్‌కు, జాతీయాభివృద్ధి మండలికి పంపుతుంది. ప్రణాళిక సంఘం ముఖ్యంగా ప్రణాళికలను తయారుచేయడం, ప్రణాళికల అమలును, ప్రగతిని సమీక్షిస్తుంది.

## జాతీయాభివృద్ధి మండలి (National Development Council - NDC):

NDC 1952, ఆగస్ట్ 6న ఏర్పాటైంది. ఇది కూడా రాజ్యాంగేతర సంస్థ. NDCకి కూడా చట్టబద్ధత లేదు. ప్రణాళిక సంఘం రూపొందించిన ప్రణాళికలను పరిశీలించడం దీని ముఖ్య విధి. NDC ఆమోదించకపోతే ప్రణాళికలు అమలు కావు. ఈ మండలికి కూడా చైర్మన్‌గా ప్రధానమంత్రి వ్యవహరిస్తారు.

ప్రారంభంలో NDCలో కేంద్ర ఆర్థికమంత్రి, అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులు సభ్యులుగా ఉండేవారు. కానీ 1967 నుంచి నూతనంగా అన్ని కేంద్రపాలిత ప్రాంతాల లెఫ్టినెంట్ గవర్నర్లను, కేంద్ర కేబినెట్ మంత్రులందరిని, కేబినెట్ సెక్రటరీస్ అందరిని సభ్యులుగా పరిగణిస్తున్నారు.

## భారతదేశంలో పంచవర్ష ప్రణాళికల సాధారణ లక్ష్యాలు:

అభివృద్ధి చెందుతున్న దేశాలు త్వరితగతిన ఆర్థికాభివృద్ధిని సాధించడానికి ప్రణాళికలు ఎంతైనా అవసరం. ప్రణాళికల సాధారణ లక్ష్యాలు.

1) జాతీయాదాయాన్ని, తలసరి ఆదాయాన్ని గరిష్ఠం చేయడం.
2) దేశ ప్రజల జీవన ప్రమాణాలను పెంచడం.
3) త్వరితగతిన పారిశ్రామికాభివృద్ధికి కృషి చేయడం.
4) ఆహారధాన్యాల ఉత్పత్తిలో, ముడిసరుకుల్లో స్వయంసమృద్ధిని సాధించడం.
5) ప్రాంతీయ అసమానతలను తొలగించి, ప్రాంతీయ సమానాభివృద్ధిని సాధించడం.
6) ఆదాయ సంపదల్లో వ్యత్యాసాలను తగ్గించడం ద్వారా పేదరికాన్ని నిర్మూలించడం.
7) ఉద్యోగావకాశాలు అధికం చేయడం ద్వారా నిరుద్యోగ నిర్మూలనను సాధించడం.
8) ధరల స్థిరీకరణ ద్వారా సుస్థిర ఆర్థికవృద్ధిని సాధించడం.
9) సేవల రంగాన్ని అభివృద్ధి చేయడం ద్వారా ఆధునీకికరణను సాధించడం.

### మొదటి పంచవర్ష ప్రణాళిక (1951-56)

ఈ ప్రణాళికను హారడ్-డోమార్ వ్యూహాన్ని అనుసరించి రూపొందించారు. వ్యవసాయ రంగానికి ప్రాధాన్యతనిచ్చారు. ఈ ప్రణాళిక మొత్తం వ్యయం 1960 కోట్లు మాత్రమే. అత్యధిక వాటాను వ్యవసాయం, నీటిపారుదలకు కేటాయించారు. దీనికి 31 శాతం అంటే 600 కోట్లు వ్యయం చేశారు. అందుకే ఈ ప్రణాళికను 'వ్యవసాయ-నీటిపారుదల ప్రణాళిక' అని అంటారు. మొదటి ప్రణాళికను 'చిన్న ప్రణాళిక' అని, 'నెహ్రూ వియన్ ప్లాన్' అని కూడా అంటారు.

ఈ ప్రణాళికలో రెండో స్థానంలో ఉన్నది రవాణా, సమాచారం. వీటికై 27 శాతం అంటే 520 కోట్లు కేటాయించారు. ఈ ప్రణాళికలో ఆశించిన వృద్ధిరేటు 2.1 శాతం ఉండగా, సాధించిన వృద్ధిరేటు (వాస్తవ వృద్ధి రేటు) 3.6 శాతం ఉంది. ఈ ప్రణాళికలోనే ఆశించిన వృద్ధిరేటు కంటే సాధించిన వృద్ధిరేటు గరిష్ఠంగా ఉంది. అంటే 1.5 శాతం ఎక్కువ వృద్ధిరేటు సాధించింది. తలసరి ఆదాయ వృద్ధిరేటు 1.8 శాతం సాధించింది.

గాంధీ గారి భావనలకు అనుగుణంగా ప్రజల భాగస్వామ్యంతో గ్రామీణ ప్రాంతాల సమగ్రాభివృద్ధిని సాధించడానికి, గ్రామాల్లో ప్రాథమిక అవసరాలను కల్పించే కార్యక్రమమైన 'Community Development Programme'ను 1952, అక్టోబర్ 2న ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగానే 1952లో కుటుంబ నియంత్రణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ CDPనే విస్తరించి 1953, అక్టోబర్ 2న 'జాతీయ విస్తరణ సేవా కార్యక్రమం' (National Extension Service Scheme - NES)గా ఏర్పాటు చేశారు.

ఈ ప్రణాళిక కాలంలోనే సింద్రీ ఎరువుల కర్మాగారం, చిత్తరంజన్ రైలింజన్ కర్మాగారం, దుర్గాపూర్‌లో

SAKSHI

హిందూస్థాన్ కేబుల్స్, విశాఖపట్నంలో హిందూస్థాన్ షిప్‌యార్డ్ , హెచ్‌ఎంటీ మైసూర్‌లో, బెంగళూరులో ఇండియన్ టెలిఫోన్ ఇండస్ట్రీని ప్రారంభించారు. బాక్రానంగల్, దామోదర్‌వ్యాలీ, హీరాకుడ్, నాగార్జునసాగర్ ప్రాజెక్టుల నిర్మాణం ఈ ప్రణాళిక కాలంలోనే ప్రారంభించారు.

**నోట్:** రుతుపవనాల అనుకూలత వల్ల మొదటి ప్రణాళికలో ఆహారధాన్యాల ఉత్పత్తి లక్ష్యాన్ని చేరుకున్నాయి. ఈ ప్రణాళిక విజయవంతమైంది. ఈ ప్రణాళికలో ధరలు 13 శాతం వరకు తగ్గాయి. ధరలు తగ్గిన ఏకైక ప్రణాళికగా గుర్తింపు పొందింది.

## 2వ పంచవర్ష ప్రణాళిక (1956-61)

ఈ ప్రణాళికను 'మహలనోబిస్' భారీ పరిశ్రమల వ్యూహం' (మహలనోబిస్ నాలుగు రంగాల నమూనా) ఆధారంగా రూపొందించారు. ఈ ప్రణాళికలో పరిశ్రమలకు ప్రాధాన్యతనిచ్చారు. ఈ ప్రణాళిక వ్యయం 4,672 కోట్లు. దీనిలో 27 శాతం వ్యయం రవాణా, సమాచారానికి చేశారు. అందుకే దీన్ని 'రవాణా, పరిశ్రమల ప్రణాళిక' అంటారు. దీన్నే 'నెహ్రూ-మహలనోబిస్' ప్రణాళిక అని, ధైర్యంతో కూడిన ప్రణాళిక (Bold Plan) అని కూడా అంటారు. ఈ ప్రణాళికలో ఆశించిన వృద్ధిరేటు 4.5 శాతం కాగా, సాధించిన వృద్ధిరేటు 4.2 శాతం కాగా, తలసరి ఆదాయ వృద్ధిరేటు 1.9 శాతం సాధించింది.

ఈ ప్రణాళికపై Industrial Regulation and Developement Act, సమసమాజ స్థాపన, 1956 పారిశ్రామిక తీర్మానం ప్రభావం పడింది. వీటివల్ల ఈ ప్రణాళికలో ప్రభుత్వ రంగానికి అత్యధిక ప్రాధాన్యత నిచ్చారు. ప్రభుత్వ రంగం ఆధీనంలో మూడు భారీ ఇనుము-ఉక్కు పరిశ్రమలను స్థాపించారు. ఇవి పది లక్షల ఉత్పత్తి సామర్థ్యం కలిగినవి.

1) పశ్చిమ జర్మనీ సహకారంతో ఒరిస్సాలో రూర్కెలా ఇనుము-ఉక్కు కర్మాగారం.
2) యూఎస్ఎస్ఆర్ సహకారంతో మధ్యప్రదేశ్ (ప్రస్తుతం ఛత్తీస్‌ఘడ్)లో బిలాయ్ ఇనుము-ఉక్కు కర్మాగారం.
3) యూకే సహకారంతో పశ్చిమ బెంగాల్‌లో దుర్గాపూర్ ఇనుము-ఉక్కు కర్మాగారం.

ఈ ప్రణాళికా కాలంలోనే నైవేలిలో లిగ్నైట్ కార్పొరేషన్, పెరంబుదూర్‌లో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, రాంచీలో భారీ ఇంజనీరింగ్ పరికరాల సంస్థ; 1957లో అటమిక్ ఎనర్జీ కమిషన్, టాటా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫండ మెంటల్ రిసెర్చ్ ఏర్పాటు చేశారు. ఈ ప్రణాళికా కాలంలోనే 1956లో పి.ఎల్.-480 ఒప్పందం కింద అమెరికా నుంచి ఆహారధాన్యాలు దిగుమతి చేసుకున్నారు. 1957-58, 1959-60 కాలాల్లో అనావృష్టి సంభవించి ధరలు 30 శాతం వరకు పెరిగాయి. కాని సంస్థాగత పటిష్టత సాధించి ఆర్థిక వ్యవస్థను ప్లవన దశకు చేర్చిన రెండో ప్రణాళిక భావి పంచవర్ష ప్రణాళికలకు ఆధారమైనది.

SAKSHI

## 3వ పంచవర్ష ప్రణాళిక (1961–66)

రెండో ప్రణాళికలో ఏర్పడ్డ ఒడిదుడుకులు దృష్టిలో పెట్టుకుని స్వయంసమృద్ధి, స్వావలంబన లక్ష్యాలుగా ఈ ప్రణాళికను అమలు చేశారు. ₹8577 కోట్ల వ్యయంతో 'సంతులన ప్రణాళిక'గా రూపొందించిన 3వ ప్రణాళికలో వ్యవసాయ, పారిశ్రామిక రంగాల అభివృద్ధికి సమాన ప్రాధాన్యతనిచ్చారు.

ఈ ప్రణాళికను హరాడ్–డోమార్ అభివృద్ధి వ్యూహం నమూనా ఆధారంగా అశోక్‌మెహతా రూపొందించారు. ఈ ప్రణాళిక ఆశించిన వృద్ధిరేటు లక్ష్యం 5.6 శాతం కాగా, సాధించినది 2.8 శాతం, తలసరి ఆదాయ వృద్ధిరేటు 0.2 శాతం సాధించడం జరిగింది. అంటే ఈ ప్రణాళిక పూర్తిగా విఫలమైంది. ఈ కాలంలో 1962లో చైనాతో యుద్ధం, 1965లో పాకిస్తాన్‌తో యుద్ధం, అనావృష్టి కారణంగా ఆశించిన విదేశీ సహాయం అందక ఇబ్బందులు, ద్రవ్యోల్బణం ఏర్పడింది. ఈ కాలంలో ధరలు 36.4 శాతం పెరిగాయి. అందుకే ఈ ప్రణాళికను విఫలమైన ప్రణాళిక, జబ్బు పడిన ప్రణాళిక, (Wahsout Plan) అపజయ ప్రణాళిక అంటారు.

ఈ ప్రణాళిక మొత్తం వ్యయం ₹8,577 కోట్లు కాగా, అత్యధికంగా రవాణా, సమాచారం మీద 24.6 శాతంగా చేశారు. వ్యవసాయం, నీటిపారుదల మీద 20.5 శాతం ఖర్చు చేశారు. ఈ ప్రణాళికలో పారిశ్రామిక రంగానికి ప్రత్యేకంగా 'దీర్ఘదర్శి ప్రణాళిక' (Perspective Plan) ఆమోదించడం జరిగింది. అందువల్ల ఈ ప్రణాళిక పూర్తిగా అపజయాన్ని పొందినప్పటికీ పారిశ్రామిక రంగంలో 9 శాతం వృద్ధిరేటు సాధించింది.

ఈ కాలంలో 1964లో యూఎస్ఎస్ఆర్ సహకారంతో బీహార్‌లో బొకారో ఐరన్ అండ్ స్టీల్ కంపెనీ స్థాపించారు.

## వార్షిక ప్రణాళికలు (1966–69):

4వ ప్రణాళిక ప్రారంభించడానికి తగిన వాతావరణం లేక 1966–69, 3 సంవత్సరాలు వార్షిక ప్రణాళికలు అమలు చేశారు. ఈ కాలాన్ని 'ప్రణాళిక విరామం', (Plan Holiday) 'ప్రణాళిక సెలవు కాలం' అంటారు. 3వ ప్రణాళిక విఫలం, నిధుల కొరత, ద్రవ్యోల్బణ ఒత్తిడి కారణ ంగా వార్షిక ప్రణాళికలు అమలు చేశారు. ఈ కాలంలో వ్యవసాయరంగంపై 23 శాతం పెట్టుబడులు కేటాయించడం జరిగింది. భారతదేశంలో వ్యవసాయ ఉత్పత్తిని, ఉత్పాదకతను ముఖ్యంగా ఆహారధాన్యాలను పెంచడానికి 1966 ఖరీఫ్ సీజన్‌లో 'నూతన వ్యవ సాయ వ్యూహం' (New Agriculture Strategy - NAS) పేరుతో 'హరిత సస్య విప్లవం' (Green Revolution) ప్రారంభించారు. ఈ మూడు సంవత్సరాల్లో ఆర్థిక వ్యవస్థ కొంత వరకు పునర్నిర్మాణం చేయబడి నాల్గో ప్రణాళిక ప్రారంభానికి పరిస్థితులు చక్కబడ్డాయి.

## 4వ పంచవర్ష ప్రణాళిక (1969–74)

ఈ ప్రణాళిక ముఖ్యోద్దేశం ఆర్థిక స్థిరత్వం లేదా స్థిరత్వంతో కూడిన వృద్ధి, స్వయంసమృద్ధి, స్వావలంబన

SAKSHI

సాధించడం (వృద్ధితో కూడిన సాంఘిక న్యాయం సాధించడం). ఈ ప్రణాళికను డా.ఆర్. గాడ్గిల్ రూపొందించారు. ఇది మహలనోబిస్ నమూనాకు భిన్నంగా భారీ పరిశ్రమల స్థానంలో మధ్యతరహా, చిన్నతరహా వేగంగా ఫలితాలనిచ్చే ప్రాజెక్టులపై దృష్టి సారించింది.

ఈ ప్రణాళిక వ్యయం ₹15.779 కోట్లు. ఇందులో వ్యవసాయం, నీటిపారుదలకు గరిష్ఠంగా 24 శాతం, పరిశ్రమలకు 23 శాతం ఖర్చు చేశారు. ఈ ప్రణాళిక ఆశించిన వృద్ధిరేటు 5.7 శాతం ఉండగా, సాధించినది 3.5 శాతం, తలసరి ఆదాయ వృద్ధిరేటు 1.1 శాతం.

ఈ ప్రణాళికా కాలంలోనే ఎగుమతుల ప్రోత్సాహం, దిగుమతుల ప్రత్యామ్నాయ విధానాన్ని అనుసరించారు. PL-480 కింద దిగుమతి చేసుకుంటున్న ఆహారధాన్యాల దిగుమతి తగ్గించడం, విదేశీ సహాయాన్ని తగ్గించడానికి ఎగుమతులు పెంచడం, ప్రాంతీయ అసమానతలు తగ్గించడానికి ప్రాధాన్యతనిచ్చింది. ప్రతికూల వాతావరణం, విద్యుచ్ఛక్తి కొరత, పారిశ్రామిక అశాంతి, రవాణా ఇబ్బందుల వల్ల అన్ని రంగాల్లో సాధించిన ఉత్పత్తి లక్ష్యాల కంటే తక్కువగా ఉంది. బంగ్లాదేశ్ విమోచన, కాందిశీకుల భారం వంటి సమస్యలతో 4వ ప్రణాళిక అంతగా విజయవంతం కాలేదు.

ఈ ప్రణాళికా కాలంలో గ్రామీణ బలహీన వర్గాలకు సహాయం చేయడానికి 1972-73లో Employment Guarantee Scheme (EGS) ప్రారంభించారు. దీన్నే 1993లో Employment Assurance Scheme (EAS)గా మార్చారు. దీన్నే 2005లో National Rural Employment Guarantee Act (NREG Act) చేసి, 2006 నుంచి ఈ పథకాన్ని అమలు చేస్తున్నారు. NREGPని 2009, అక్టోబర్ 2 నుంచి Mahatma Gandhi National Rural Employment Guarantee Schemeగా పేరు మార్చారు.

గ్రామాల్లో తాగునీరు కల్పించడం కోసం 1972-73లో ARWSP (Accelerated Rural Water Supply Programme)ను ప్రారంభించారు. కరువు పీడిత ప్రాంతాల్లో భూగర్భ జలాల అభివృద్ధికై DPAP (Drought Prone Area Programme)ను 1973లో ప్రారంభించారు. DPAP పథకానికి కేంద్ర రాష్ట్రాలు 50:50 నిధులు కేటాయిస్తాయి. సన్నకారు రైతులకు సాంకేతిక, విత్తపర సహాయం అందించడానికి 1973-74లో Marginal Farmers and Agricultural Labours Agency (MFALA) ప్రారంభించారు. అదే విధంగా చిన్నకారు రైతులకు సాంకేతిక, విత్తపర సహాయం అందించడానికి 1974-75లో Small Farmers Development Agency (SFDA)ని ప్రారంభించారు. అదే విధంగా చిన్నకారు రైతులకు సాంకేతిక, విత్తపర సహాయం అందించడానికి 1974-75లో Marginal Farmers and Agricultural Labours Agency (MFALA) ప్రారంభించారు. అదే విధంగా చిన్నకారు రైతులకు సాంకేతిక, విత్తపర సహాయం అందించడానికి 1974-75లో Small Farmers Development Agency (SFDA)ని ప్రారంభించారు. మెట్ట ప్రాంతాల అభివృద్ధి కోసం నీటిపారుదల వినియోగంకై 1975లో Command Area Development Programme (CADP) ప్రారంభించారు.

SAKSHI

1974లో ఇందిరాగాంధీ పేదరిక నిర్మూలనకు 'గరిబీ హఠావో' నినాదం ఇచ్చారు.

## 5వ పంచవర్ష ప్రణాళిక (1974-79)

పేదరిక నిర్మూలన, ఆర్థిక స్వావలంబన ప్రాధాన్యతగా ఏర్పాటు చేశారు. దీన్ని డి.పి. ధర్ రూపొందించారు. ఈ ప్రణాళిక మొదటగా 5.5 శాతం ఆశించిన వృద్ధిరేటును తర్వాత 4.4 శాతానికి తగ్గించారు. కాని వాస్తవంగా సాధించిన వృద్ధిరేటు 4.8 శాతం, తలసరి ఆదాయ వృద్ధిరేటు 2.7 శాతం. ఈ ప్రణాళిక వ్యయం ₹39,426 కోట్లు కాగా అధిక వ్యయం పరిశ్రమలు, సమాచారానికి 26 శాతం చేశారు. ఆ తర్వాత వ్యవసాయం, నీటిపారుదలకు 22 శాతం ఖర్చు చేశారు.

వ్యవసాయ రంగంలో నిరుద్యోగిత, అనుద్యోగిత పేదరికానికి కారణంగా గుర్తించి ఆర్థిక వృద్ధిరేటు ఎక్కువగా ఉన్నంత మాత్రాన పేదరిక నిర్మూలన జరగదని గుర్తించారు. ఈ ప్రణాళికలో సాంఘిక న్యాయం కోసం అనేక కార్యక్రమాలు చేపట్టడం జరిగింది.

ప్రాధాన్యత దృష్ట్యా ఈ ప్రణాళికను 'పేదరిక ప్రణాళిక' అంటారు. పేదరిక నిర్మూలనకై 1975, జూలై 1న 20 అంశాల కార్యక్రమం (20 Point Programme) ప్రారంభించారు. పేదరికాన్ని నిర్మూలించడానికి, గ్రామీణ ప్రజల ఆదాయ స్థాయిని పెంచుతూనే గ్రామాల కనీస అవసరాలైన తాగునీరు, విద్య, వైద్యం, రహదారులు, శానిటేషన్ మొదలైన వాటిని కల్పించడానికి 1975లో కనీస అవసరాల పథకం (Minimum Needs Programme - MNP) ప్రారంభించారు.

1975-76లో 'సమగ్ర శిశు అభివృద్ధి పథకం' (Integrated Child Development Scheme - ICDS) ప్రారంభించారు. ఇది 1) గర్భిణీ స్త్రీలకు 2) 6 సంవత్సరాల లోపు శిశువులకు 3) పాలిచ్చే తల్లులకు వర్తించే పథకం.

1977-78లో Food for Work Programme (FWP) పనికి ఆహార పథకం రాజస్థాన్‌లో ప్రారంభించారు. గ్రామీణ పేదరికాన్ని రూపుమాపడానికి, ఆహార భద్రత కల్పించడానికి వేతనంతో కూడిన ఉపాధిని కల్పించే కార్యక్రమం ఇది. వ్యవసాయదారులకు, వ్యవసాయ కూలీలకు పని కల్పించి వేతనాన్ని పదార్థాల రూపంలో అందజేస్తారు. FWP పథకాన్ని 1980లో National Rural Employment Programme - (NREP)గా మార్చారు. ఈ కార్యక్రమం 2004లో National Food for Work Programme (NFWP) పేరుతో అమలు చేయబడుతుంది. ఇది 2006, ఫిబ్రవరి 2 నుంచి 'జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం' (NREGB)లో విలీనం చేయబడినది.

ఎడారి ప్రాంతాల అభివృద్ధి పథకం (Desert Development Programme - DDP) 1977-78లో ఏడు

రాష్ట్రాల్లోని, 36 జిల్లాల్లో ప్రారంభించారు. ఈ కార్యక్రమం కింద ఏపీ నుంచి అనంతపూర్ జిల్లా ఎంపికైంది.

గ్రామీణ ప్రాంతాల్లోని 'పేదల్లో అతి పేదవారి కోసం' 1977లో 'అంత్యోదయ పథకం' 1977లో ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని మొదటగా రాజస్థాన్‌లోను తర్వాత ఏపీలోను ఆ తర్వాత దేశమంతటా విస్తరించారు.

ఈ ప్రణాళికలో సమ్మె చట్ట విరుద్ధం చేసి పని గంటలు పెంచారు. ఉత్పత్తి పెరిగింది. ఆహారధాన్యాల నిల్వలు పెరిగాయి. విదేశీ మారక ద్రవ్య నిల్వలు పెరిగాయి. అనుకూల చెల్లింపుల శేషం ఏర్పడింది. అయితే కాంగ్రెసేతర ప్రభుత్వం అయినా జనతా పార్టీ ప్రభుత్వం ఏర్పాటు చేసి, నిరంతర ప్రణాళికలను అమలు చేయడం వల్ల 5వ ప్రణాళిక ఒక సంవత్సరం ముందుగానే ముగిసింది. అది 1978 లోనే ముగిసింది.

## నిరంతర ప్రణాళికలు (1978-80):

నిరంతర ప్రణాళిక భావనను మొట్టమొదటగా జనతా పార్టీ ప్రవేశపెట్టింది. ఈ భావనను స్వీడన్ ఆర్థికవేత్త అయినా గున్నార్ మిరాల్డ్ తన 'Asian Drama' అనే గ్రంథంలో పేర్కొన్నారు. ఈ ప్రణాళికలు ఎక్కువగా జపాన్, పోలాండ్, మెక్సికోలలో విజయవంతం అవుతున్నాయి. ఈ ప్రణాళికను భారతదేశంలో ప్రొఫెసర్. లకడావాలా రూపొందించారు.

నిరంతర ప్రణాళికలు ఎప్పుడు చూసినా 5 సంవత్సరాలు ఉంటాయి. అయితే ప్రతి సంవత్సరం గడిచిన సంవత్సరాన్ని తొలగించి, రాబోయే మరొక సంవత్సరాన్ని కలుపుతూ ఉంటారు. అంటే ఈ ప్రణాళికల్లో ప్రతి సంవత్సరం కేటాయింపులు, లక్ష్యాలు మారుతూనే ఉంటాయి.

నిరంతర ప్రణాళికా కాలంలో కుటీర, చిన్నతరహా పరిశ్రమలకు, గ్రామీణాభివృద్ధికి ప్రాధాన్యతనిచ్చారు. శ్రమ సాంద్రత ఉత్పత్తుల ఎంపిక వల్ల ఉద్యోగ కల్పనను పెంచారు. భారతదేశానికి అవసరమైన విధానాన్ని ఎన్నుకోవడం వల్ల అత్యధిక ఫలితాలు సాధించడం జరిగింది. అందుకే ఈ కాలాన్ని 'స్వర్ణయుగం'గా పేర్కొన్నారు. పారిశ్రామిక వికేంద్రీకరణ సాధించడానికి ప్రతి జిల్లాకు ఒక District Industrial Centre (DIC)ను ఏర్పాటు చేశారు.

సమగ్ర గ్రామీణాభివృద్ధి పథకాన్ని Integrated Rural Development Programme (IRDP)ని మొదటగా 1978లో 2300 బ్లాకుల్లో ప్రయోగాత్మకంగా ప్రారంభించారు. దీన్ని 1980, అక్టోబర్ 2 నుంచి దేశ వ్యాప్తంగా అమల్లోకి తెచ్చారు. ఈ పథకానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 50:50 నిష్పత్తిలో నిధులు భరిస్తాయి. 1999, ఏప్రిల్ 1 నుంచి IRDPని Swarnajayanthi Grameena Swarozgar Yojana (SGSY)లో విలీనం చేశారు.

SAKSHI

దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న గ్రామీణుల్లో 18-35 సంవత్సరాల మధ్య వయస్కులకు స్వయం ఉపాధి కల్పించడానికి 1979లో Training for Rural Youth for Self-Employment (TRYSEM)ను ప్రారంభించారు. ఈ పథకాన్ని 1999, ఏప్రిల్ 1 నుంచి SGSYలో విలీనం చేశారు.

## 6వ పంచవర్ష ప్రణాళిక (1980-85)

ఈ ప్రణాళికను రెండుసార్లు ప్రవేశపెట్టారు. 1977లో అధికారంలోకి వచ్చిన జనతా ప్రభుత్వం 1978-83 కాలానికి నిరంతర ప్రణాళిక (Rolling Plan) ప్రవేశపెట్టింది. తర్వాత 1980లో తిరిగి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతర ప్రణాళికలను రద్దు చేసి 1980-85 కాలానికి ఒక ప్రణాళికను తయారుచేసింది. ఈ ప్రణాళికనే అమలు చేశారు. ప్రొఫెసర్. లకడావాలా ఈ ప్రణాళికను రూపొందించారు.

ఈ ప్రణాళికలో 'లాభదాయక ఉపాధి విస్తరణ అవకాశాలు తద్వారా పేదరిక నిర్మూలన, సాంకేతిక స్వావలంబన లక్ష్యాలుగా తీసుకున్నారు. మొదటిసారిగా శక్తి/ఇంధనం (Energy) అనే రంగానికి ప్రాధాన్యత ఇవ్వడం జరిగింది. ఇలా కొన్ని అంశాలకు ప్రాధాన్యతనివ్వడంవల్ల ఈ ప్రణాళికను 'సమగ్ర ప్రణాళిక' (Comprehensive Plan) అంటారు. ఈ ప్రణాళికలో యాంత్రీకరణ ప్రవేశపెట్టాలని ఆలోచన వచ్చింది.

6వ ప్రణాళిక వ్యయం ₹1,10,967 కోట్లు. మొట్టమొదటగా లక్ష కోట్లు దాటిన ప్రణాళిక. ఈ ప్రణాళికలో శక్తికి/ఇంధనానికి అత్యధికంగా 28 శాతం కేటాయించారు. తర్వాత వ్యవసాయ, నీటిపారుదలకు 24 శాతం ఖర్చు చేశారు. ఈ ప్రణాళికలో ఆశించిన వృద్ధిరేటు 5.2 శాతం కాగా, సాధించినది 5.7 శాతం, తలసరి ఆదాయ వృద్ధిరేటు 3.2 శాతంగా నమోదైంది.

ఈ ప్రణాళికా కాలంలో మూడు ఇనుము-ఉక్కు కర్మాగారాలు స్థాపించారు. 1) ఏపీలోని విశాఖపట్టణం 2) తమిళనాడులోని సేలం 3) కర్ణాటకలోని విజయనగర్.

1980, ఏప్రిల్ 15న 200 కోట్ల మూలధనం మించిన ఆరు బ్యాంకులను ఇందిరాగాంధీ జాతీయ చేసింది. 1982, జూలై 12న శివరామన్ కమిటీ సిఫారసుల మేరకు National Bank for Agriculture and Rural Development - NABARDను ఏర్పాటు చేయడం జరిగింది. ఎగుమతి, దిగుమతిదారులకు రుణం అందజేయడానికి 1982లో EXIM (Export-Import Bank) బ్యాంక్ స్థాపించారు.

Food for Work Scheme (FWS)నే 1980లో NREPగా మార్చారు. ఇది గ్రామీణ పేదవారికి వేతన ఉద్యోగితను కల్పించే కార్యక్రమం. 'జాతీయ గ్రామీణ ఉపాధి పథకం' (National Rural Employment Programme - NREP). ఈ పథకంలో సగం వేతనం ఆహార రూపంలో, సగం వేతనం నగదు రూపంలో చెల్లిస్తారు. NREPని 1989లో Jawahar Rojgar Yojana (JRY)గా మార్చారు.

SAKSHI

**DWCRA-1982, Development of Women and Children in Rural Areas:**

గ్రామీణ మహిళల, శిశువుల జీవనంలో గుణాత్మక మార్పును తీసుకురావడం కోసం ఈ కార్యక్రమం ప్రారంభించారు. స్త్రీలకు శిక్షణ ఇవ్వడం ద్వారా స్వయం ఉపాధిని కల్పించడం ఈ కార్యక్రమం లక్ష్యం. DWCRA కార్యక్రమం Integrated Rural Development Programme (IRDP)లో అంతర్భాగంగా ప్రారంభమైంది. ఈ పథకాన్ని 1999, ఏప్రిల్ 1 నుంచి SGSYలో విలీనం చేశారు.

RLEGP-1985, ఆగస్ట్ 15 (Rural Landless Employment Guarantee Programme) గ్రామీణ ప్రాంతాల్లోని భూమిలేని కుటుంబంలోని ఒక వ్యక్తికి సంవత్సరంలో 100 రోజుల పాటు పని కల్పించే కార్యక్రమం. దీనికి పూర్తిగా కేంద్రం నిధులు సమకూరుస్తుంది.

**నోట్:** RLEGPని NREP (National Rural Employment Programme)తో కలిపి 1989లో జవహర్ రోజ్‌గార్ యోజన (JRY)ను ప్రారంభించారు.

## 7వ పంచవర్ష ప్రణాళిక (1985–90)

1985–90 సంవత్సరాలకు ప్రవేశపెట్టిన 7వ పంచవర్ష ప్రణాళిక లక్ష్యం పేదరిక నిర్మూలన, ప్రాంతీయ అసమానతలు తొలగించడం. ఆహారం, ఉద్యోగిత, ఉత్పాదకత ప్రధాన అంశాలుగా ఉత్పత్తి సామర్థ్యం పెంచడానికి పారిశ్రామిక రంగంలో ఆధునికీకరణ, శ్రామిక యాజమాన్య సంబంధాలు మెరుగుపరచడానికి కృషి చేయాలని నిర్ణయించింది. ఉపాధి విస్తరణకు ఇంతకు ముందు ప్రణాళికల్లో చేపట్టిన శ్రమసాంద్రత పద్ధతులను ఉపయోగించే సాంద్ర వ్యవసాయం, నీటిపారుదల సౌకర్యాల విస్తరణ పథకాలను కొనసాగించడం.

ఈ ప్రణాళికను 'వకీల్–బ్రహ్మానందం వేతన వస్తువుల వ్యూహం' ఆధారంగా తయారుచేశారు. ఈ ప్రణాళిక పాక్షిక సరళీకరణ విధానాన్ని అవలంబించింది. దీనిలో ప్రైవేట్ రంగం, సైన్స్ అండ్ టెక్నాలజీ రంగం, ఇన్ఫర్మేషన్ అండ్ టెక్నాలజీ రంగం, సంఘటిత రంగం ప్రాధాన్యతను గుర్తించారు. ఈ ప్రణాళికను రాజీవ్ మోడల్ ప్లాన్, ఉద్యోగ కల్పన ప్రణాళిక, శక్తి ప్రణాళికగా పేర్కొన్నారు.

ఈ ప్రణాళిక వ్యయం ₹2,18,730 కోట్లు. దీనిలో శక్తి/ఇంధన రంగానికి 28 శాతం, వ్యవసాయం, నీటిపారుదలకు 22 శాతం, రవాణా, సమాచారానికి 19 శాతం, సాంఘిక సేవలకు 18 శాతం, పరిశ్రమలకు 13 శాతం ఖర్చు చేశారు. ఈ ప్రణాళికలో 5 శాతం వృద్ధిరేటు ఆశించగా 6 శాతం సాగించారు. కాగా తలసరి ఆదాయ వృద్ధిరేటు 3.7 శాతం.

7వ ప్రణాళికా కాలంలో ఎస్సీ, ఎస్టీ, వెట్టిచాకిరి నుంచి విముక్తులైన వారికి, వితంతువులకు, పేదవారికి గృహవసతి కల్పించేందుకు 1985–86లో ఇందిరా అయాస్ యోజన (IAY) కార్యక్రమం ప్రారంభించారు.

SAKSHI

1986లో నేషనల్ పాలసీ ఆన్ ఎడ్యుకేషన్ (NPE) కార్యక్రమం ప్రారంభించారు. దీని ప్రకారం విద్యపై జీడీపీలో 6 శాతం కేటాయించాలి.

గ్రామీణ ప్రాంతాలతో అభివృద్ధి కార్యక్రమాల కోసం కృషి చేస్తూ, సాంకేతిక సహాయం అందించే స్వచ్ఛంద సంస్థలకు ఆర్థిక సహాయం చేస్తూ, ఆ సంస్థలను ప్రోత్సహించడానికి గ్రామీణాభివృద్ధి శాఖ ఆధీనం ఆధ్వర్యంలో పనిచేసే Council for Advancement of People's Action and Rural Technology - (CAPART)ను 1986, సెప్టెంబర్ 1న ఢిల్లీలో ప్రధాన కేంద్రంగా ఏర్పాటు చేశారు.

1986లోనే Central Rural Sanitation Programme - (CRSP)ను స్థాపించారు. ఇది గ్రామీణ పారిశుద్ధ్యానికి ఉపయోగపడే కార్యక్రమం.

పరిశ్రమల ఖాయిలాకు సంబంధించిన ఒక చట్టాన్ని 1985లో చేశారు. దీని పేరు Sick Industries Companies Act (SICA). ఈ చట్టాన్ని అమలుపరిచేందుకు 1987లో Board for Industrial Financial Reconstruction (BIFR) ఏర్పాటు చేశారు. అతిచిన్న/లఘు సంస్థలకు/సూక్ష్మ సంస్థలకు రుణ సహాయం చేసేందుకు 1987లో National Equity Fund (NEF)ను ప్రారంభించారు.

1987లోనే Tribal Co-operative Marketing Development Federation (TRIFED) ఏర్పాటు చేశారు. ఇది గిరిజనులు ఉత్పత్తి చేసిన వస్తువులకు మార్కెటింగ్ కల్పించడానికి జాతీయ స్థాయిలో సహాయపడుతుంది.

జాతీయ స్థాయిలో వయోజన విద్యావ్యాప్తికై 1988లో National Literacy Mission (NLM) ప్రారంభించారు. 1988లోనే Securities and Exchange Board of India (SEBI)ని ఏర్పాటు చేశారు. ఇది సెక్యూరిటీ మార్కెట్‌లను నియంత్రిస్తుంది.

**Milton Wells Scheme (MWS)–1988:** గ్రామీణ ప్రాంతాల్లో ఎస్సీ, ఎస్టీలకు సన్నకారు, ఉపాంత, చిన్నకారు రైతులకు, వెట్టిచాకిరి నుంచి విముక్తులైన వారికి సాగునీరు కల్పించడానికి (MWS) 10 లక్షల బావులను ఉచితంగా తవ్వి ఇచ్చే కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని 1999లో Swarnajayanthi Gram Swarozgar Yojana-(SGSY)లో విలీనం చేశారు.

**Jawahar Rozgar Yojana (JRY)–1989:** ఇది గ్రామీణ ఉపాధి పథకం. ఇది గ్రామీణ ప్రాంతాల్లోని పేద వారికి, నిరుద్యోగులకు ఉపాధి కల్పించడం ద్వారా గ్రామీణ పేదల జీవన ప్రమాణాన్ని పెంచడానికి, సామా

జిక ఆస్తుల నిర్మాణం చేపడతారు. ఈ పథకం కింద నిధులు నేరుగా కేంద్రం నుంచి గ్రామ పంచాయితీలకు అందిస్తారు. ఈ పథకంలో మహిళలకు 30 శాతం రిజర్వేషన్ కల్పించాలి. JRYని 1999లో Jawahar Grama Samrudhi Yojana-(JGSY)గా మార్చారు. మరల 2001లో JGSYను, Employment Assurance Scheme - (EAS) కలిపి Sampoorna Grameena Rojgar Yojana-(SGRY)ని ప్రారంభించారు.

**Nehru Rozgar Yojana (NRY)–1989:** పట్టణ ప్రాంత పేదలకు, నిరుద్యోగులకు ఉపాధి కల్పించి వారి జీవన ప్రమాణాలను మెరుగుపరచడానికి NRYని 1989లో ప్రారంభించారు. దీన్ని 1990 నుంచి అమలు చేస్తున్నారు. NRYని 1997, డిసెంబర్ 1న Swarna Jayanthi Sahari Rojgar Yojana-(SJSRY)గా మార్చారు.

### వార్షిక ప్రణాళికలు (1990–1992):

ప్రపంచ రాజకీయ పరిణామాలు, అంతర్గత రాజకీయ అనిశ్చిలత కారణంగా 1990లో ప్రారంభం కావల్సిన 8వ పంచవర్ష ప్రణాళిక అమలు కాలేదు. 1990–1992లో వార్షిక ప్రణాళికలు అమలు చేశారు. ఇది అధికారిక ప్రణాళికల సెలవు కాదు.

ఈ వార్షిక ప్రణాళిక కాలంలో చిన్నతరహా పరిశ్రమలకు రుణ సహాయం అందించడానికి Small Industries Development Bank of India (SIDBI)ని 1990లో లక్నోలో ఏర్పాటు చేశారు.

సురక్షిత తాగునీటి సౌకర్యం కోసం Rajiv Gandhi National Drinking Water Mission (RGNDWM)ని 1991లో ప్రారంభించారు. పట్టణ ప్రాంతం వారికి మౌలిక సౌకర్యాలు కల్పించడానికి Urban Basic Services Programme (UBSP)ను 1990–1991లో ప్రారంభించారు.

## 8వ వార్షిక ప్రణాళిక (1992–97)

1990–92 రెండు సంవత్సరాల విరామం తర్వాత 1992–97 కాలానికి పి.వి. నరసింహం ప్రభుత్వం 8వ పంచవర్ష ప్రణాళికను అమలు చేసింది. తీవ్ర ద్రవ్యోల్బణం, ప్రభుత్వ ద్రవ్యం లోటు, ప్రతికూల వ్యాపార చెల్లింపుల శేషం, కనిష్ట స్థాయి పెట్రోల్ నిల్వలు, దిగుమతులకు చెల్లించడానికి విదేశీ మారక ద్రవ్య సహాయానికి అంతర్జాతీయ సంస్థలు నిరాకరించడం వంటి సంక్షోభ పరిస్థితుల్లో ఈ ప్రణాళిక ప్రారంభమైంది. స్థూల అసమతౌల్య పరిస్థితులను చక్కదిద్ది, ప్రపంచ పురోగతికి అనుగుణంగా ఆర్థిక వ్యవస్థను చైతన్యవంతం చేయడానికి ఆర్థిక సంస్కరణలు ప్రవేశపెట్టాలని నిర్ణయించారు. జాతీయాదాయం వృద్ధి, ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపరచడం, ఉత్పాదక ఉపాధి అవకాశాలు కల్పించడానికి ప్రైవేట్ పెట్టుబడులు, విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు (FDI) అత్యవసరమని భావించి, మార్కెట్లు ప్రాతినిధ్యం పెంచడానికి సరళీకృత విధానాలు అమలు చేయాలని నిశ్చయించారు.

SAKSHI

8వ ప్రణాళిక 'మానవ వనరుల అభివృద్ధి, నిరుద్యోగ నిర్మూలన, గ్రామీణాభివృద్ధి' ప్రాధాన్యత అంశంగా ప్రారంభమైంది. ఆర్థిక సంస్కరణల్లో భాగంగా ఈ ప్రణాళికను 'సూచనాత్మక ప్రణాళిక' ఆధారంగా రూపొందించారు. 8వ ప్రణాళిక వ్యయం ₹4,85,460 కోట్లు. ఈ మొత్తాన్ని రంగాల వారీగా ఇంధనం/శక్తి రంగానికి 27 శాతం, సాంఘిక సేవలకు 22 శాతం, వ్యవసాయం, నీటిపారుదల 21 శాతం, రవాణా 21 శాతం, పరిశ్రమలు 10 శాతంగా కేటాయించారు. రవాణా, ఇంధనం వంటి అవస్థాపన అభివృద్ధి, పబ్లిక్ పెట్టుబడుల ద్వారా సరళీకృత విధానాలు, ప్రైవేట్ రంగ పెట్టుబడులు, ఉత్పాదక ఉద్యోగిత కల్పిస్తాయని భావించి, పబ్లిక్ రంగ సంస్థల ప్రైవేటీకరణ ద్వారా సమకూరిన ద్రవ్య వనరులు సాంఘిక రంగాల అభివృద్ధికి మళ్లించాలని నిశ్చయించారు.

ఈ ప్రణాళిక వృద్ధిరేటు లక్ష్యం 5.6 శాతం కాగా, సాధించిన వృద్ధిరేటు 6.7 శాతం, తలసరి ఆదాయ వృద్ధి రేటు 4.6 శాతంగా పెరిగింది.

**NRF:** సరళీకృత ఆర్థిక విధానాల వల్ల నష్టపోయిన వ్యక్తులకు, సంస్థలకు సహాయం చేయడానికి 1992, ఫిబ్రవరిలో National Renewal Fund (NRF)ను ఏర్పాటు చేశారు. అయితే నిధుల కొరత కారణంగా NRFను 2000లో రద్దు చేశారు.

**Supply of Imported Toolkits to Rural Artisans (SITRA)-1992:** గ్రామీణ ప్రాంతాల్లోని చేతివృత్తుల వారి ఉత్పత్తుల నాణ్యత పెంచడానికి ఆధునిక పనిముట్లను పంపిణీ చేసే కార్యక్రమం. ప్రారంభంలో ఇది IRDPలో అంతర్భాగంలో అమలైంది. 1999లో SITRAను SGSYలో విలీనం చేశారు.

**Employment Assurance Scheme (EAS)-1993:** Employment Guarantee Scheme of Maharashtra పథకాన్ని 1972-73లో దేశంలోనే మొదటిసారిగా మహారాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టింది. ఈ పథకాన్ని ఆదర్శంగా తీసుకుని దేశం మొత్తం అమలు చేయడానికి EASను ప్రవేశపెట్టారు (1993). గ్రామీణ ప్రాంతం వారికి 100 రోజులు ఉపాధికల్పించే కార్యక్రమం ఇది. దీన్ని 'జిల్లా గ్రామీణాభివృద్ధి ఏజెన్సీ' (DRDA) అమలు చేస్తుంది. EAS (1993)ను Jawahar Gramin Samridhi Yojana (JGSY-1999, April) తో కలిపి 2001, సెప్టెంబర్ 25న Sampoorna Gramin Rojgar Yojana (SGRY)ను ప్రారంభించారు.

**Prime Minister's Rozgar Yojana (PMRY)-1993, అక్టోబర్ 2:**

దీన్ని మొదటగా పట్టణ ప్రాంతాల్లో అమలు చేశారు (అక్టోబర్, 1993). ఏప్రిల్ 1, 1994 నుంచి దేశమంతటికీ విస్తరించారు. విద్యావంతులైన నిరుద్యోగ యువకులకు (18-35 సంవత్సరాలు) స్వయం ఉపాధి కోసం 2 లక్షల వరకు రుణాన్ని మంజూరు చేస్తారు. ఇద్దరు కంటే ఎక్కువ సభ్యులు కలిసి ఒక ప్రాజెక్టును ఏర్పాటు చేస్తే 10 లక్షల వరకు రుణాన్ని మంజూరు చేస్తారు. ఈ రుణాలపై సబ్సిడీ 15 శాతం వరకు లేదా గరిష్టంగా ₹ 15,000 వరకు ఉంటుంది. లబ్ధిదారుల ఎంపికలో ఎస్సీ, ఎస్టీలకు 22.5 శాతం, ఇతర వెనుకబడిన తరగతుల

SAKSHI

వారికి 27 శాతం వరకు రిజర్వేషన్ కలుగజేస్తారు. PMRYను ఆగస్ట్ 15, 2008లో Prime Minister's Employment Generation Programme (PMEGP)లో కలిపివేశారు.

**Mahila Samridhi Yojana (MSY)-1993, అక్టోబర్ 2:**

గ్రామీణ మహిళల్లో పొదుపు ప్రవృత్తి పెంచడానికి, వారికి ఆర్థిక భద్రత కల్పించడానికి కేంద్రం నిధులతో 1993, అక్టోబర్ 2న ఈ పథకం ప్రారంభించారు. 18 సంవత్సరాలు దాటిన గ్రామీణ మహిళలు తమ ప్రాంతంలోని పోస్టాఫీస్‌లో రోజుకు కనీసం ఒక్క రూపాయికి తగ్గకుండా పొదుపు చేసి, ఆ సొమ్ము మొత్తాన్ని ఒక సంవత్సర కాలం వరకు నిల్వ ఉంచితే కేంద్ర ప్రభుత్వం 25 శాతం బోనస్ ఇస్తుంది. అంటే గరిష్ఠంగా సంవత్సరానికి ₹ 300 వరకు ఇస్తుంది. MSYను జూలై 12, 2001లో Mahila swayam Sidha Yojana (MSSY)లో విలీనం చేశారు.

**Member of Parliament Local Area Development Scheme (MPLADS)-1993, డిసెంబర్ 23:**
పార్లమెంటు సభ్యులు తమ నియోజకవర్గ అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం ఒక సంవత్సరానికి కోటి రూపాయలను ఇస్తుంది. లోక్‌సభ ఎంపీ మొత్తాన్ని తన నియోజక వర్గానికి, రాజ్యసభ ఎంపీ తను ప్రాతినిధ్యం వహించే రాష్ట్రానికి ఖర్చు చేయాలి. 10 లక్షలకు లోపు పనులను ఎంపీ సిఫారసు చేసినట్లయితే, ఆ నిధులు కలెక్టర్ ద్వారా మంజూరు చేయడం జరుగుతుంది. ఈ మొత్తాన్ని 1998లో రెండు కోట్లకు పెంచారు. ప్రస్తుతం 2011లో 2 కోట్ల నుంచి 5 కోట్లకు పెంచారు.

**Ganga Kalyan Yojana (GKY)-1997, ఫిబ్రవరి 1:** GKY పథకాన్ని 1997, ఫిబ్రవరి 1న దేశంలోని అన్ని జిల్లాల్లో ప్రవేశపెట్టారు. సన్నకారు, చిన్నకారు రైతులకు నీటిపారుదల సౌకర్యాన్ని కల్పించడానికి సబ్సిడీతో కూడిన రుణాన్ని కల్పించే కార్యక్రమం. రైతులకు ఒక హెక్టారుకు ₹5000 వరకు కల్పిస్తుంది. ఈ మొత్తాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 80:20 వంతున భరిస్తాయి. ఈ పథకాన్ని 1999, ఏప్రిల్ 1న Swarna Jayanthi Gram Swarozgar Yojana (SGSY)లో విలీనం చేశారు.

**National Social Assistance Programme (NSAP)-1995:** ఆదేశికసూత్రాలను దృష్టిలో ఉంచుకొని దేశంలోని పేద ప్రజలకు అవసరమయ్యే సామాజిక అవసరాలు తీర్చడానికి ఈ కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమం సామాజిక అభివృద్ధికై ఏర్పాటైంది. NSAPలో భాగంగా 3 పథకాలు అమలవుతున్నాయి. అవి..

1) IGNOAPS - Indira Gandhi National Old Age Pension Scheme - పేదలకు పెన్షన్ సౌకర్యం.
2) NFBS - National Family Benefit Scheme - కుటుంబ ఆధారమైన వ్యక్తి మరణిస్తే ₹10,000 వరకు ఆర్థిక సహాయం కల్పిస్తుంది.
3) Annapurna - ఏ ఆధారం లేని వృద్ధులకు నెలకు 10 కేజీల బియ్యం ఉచితంగా పంపిణీ చేస్తారు.

SAKSHI

## 9వ పంచవర్ష ప్రణాళిక-1997-2002

యునైటెడ్ ఫ్రంట్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 9వ ప్రణాళిక ముఖ్య లక్ష్యం సాంఘిక న్యాయం. సమానత్వంతో కూడిన వృద్ధి. జన నాణ్యత, ఉత్పాదకత, ఉద్యోగిత ప్రాంతీయ సమానాభివృద్ధి స్వావలంబన ప్రధాన అంశాలుగా పేదరిక నిర్మూలన, ఉపాధి కల్పనకు వ్యవసాయాభివృద్ధికై ప్రత్యేక కృషి జరపాలని నిశ్చయించారు. ఈ సమస్యలు 15 సంవత్సరాల కాలంలో రూపుమాపగలమని భావించారు.

ప్రభుత్వరంగం పెట్టుబడులు 8,59,200 కోట్లు కాగా వాస్తవంగా ఖర్చు అయిన మొత్తం 9,41,047 కోట్లు. దీనిలో అత్యధికం రవాణా, సమాచారం 25 శాతం, శక్తి/ఇంధనం 23.3 శాతం, వ్యవసాయం, నీటిపారుదల 21.4 శాతం, సాంఘిక సేవలు 21 శాతం, పరిశ్రమలు 8 శాతం కేటాయించారు. ఈ ప్రణాళికలో మొదటగా 7 శాతం వృద్ధిరేటును నిర్ణయించి, తర్వాత 6.5 శాతానికి తగ్గించారు. కాగా సాధించిన వృద్ధిరేటు 5.4 శాతం ఉంది. తలసరి ఆదాయ వృద్ధిరేటు 3.4 శాతం ఉంది.

**Swarna Jayanthi Shahari Rozgar Yojana (SJSRY)-1997 డిసెంబర్ 1:**

భారతదేశం స్వాతంత్ర్యం సాధించిన గోల్డెన్ జూబ్లీ ఇయర్ (50 సంవత్సరాలు)ను పురస్కరించుకొని SJSRY కార్యక్రమం ప్రారంభించారు. ఇది పట్టణ ప్రాంత పేదవారికి, నిరుద్యోగులకు, అల్ప ఉద్యోగులకు స్వయం ఉపాధి, వేతన ఉపాధి కల్పించే కార్యక్రమం. దీనికి కావల్సిన నిధులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 75:25లో భరిస్తాయి. ఈ పథకం దేశంలోని అన్ని పట్టణ ప్రాంతాలకు వర్తిస్తుంది.

SJSRY పథకంలో 3 పట్టణ ప్రాంత పథకాలు కలుపబడినవి. అవి..

1. NRY - Nehru Rozgar Yojana - 1989
2. UBSP - Urban Basic Service for the Poor - 1990-91
3. PMIUPEP - Prime Minister's Integrated Urban Poverty Eradication Programme - 1995

SJSRYకి అనుబంధంగా 3 ఉప పథకాలు అమలు చేయబడుతున్నాయి. అవి..

1. USEP - Urban Self Employment Programme
2. UWEP - Urban Wage Employment Programme
3. DWCUA - Development of Women and Children in Urban Areas

**Bagya Shree Batika Kalyan Yojana (BSBKY) - అక్టోబర్ 19,1998:** తల్లిదండ్రులు మరణించినప్పుడు (ఆడపిల్లకు) బాలికకు ఆర్థిక సహాయం చేసి, వారి పరిస్థితులు మెరుగుపరిచే కార్యక్రమం.

**Raja Rajeswari Mahila Kalyan Yojana (RRMKY) అక్టోబర్ 19, 1998:** భర్త మరణించిన కుటుంబానికి ఆర్థిక సహాయం కల్పించే కార్యక్రమం. ఈ పథకంలో స్త్రీలకు బీమా సౌకర్యం కల్పిస్తారు.

**Swarna Jayanthi Gram Swarozgar Yojana (SGSY)-1999, ఏప్రిల్ 1:** దేశంలో అమలవుతున్న వివిధ స్వయం ఉపాధి పథకాలను విలీనం చేసి ఏర్పాటు చేసిన గ్రామీణ ఏకైక కార్యక్రమం SGSY. దీనిలో 6

SAKSHI

పథకాలను విలీనం చేయడం జరిగింది. అవి...

1. IRDP - 1978
2. TRYSEM - 1979
3. DWCRA - 1982
4. MWS - 1988-89
5. SITRA - 1992
6. GKY - 1997-98

ఈ పథకం ద్వారా లబ్దిదారులకు 30 శాతం నుంచి 50 శాతం వరకు సబ్సిడీ గల రుణాలను బ్యాంకుల ద్వారా అందజేస్తారు. ఈ పథకానికి కావల్సిన నిధులను 75:25 నిష్పత్తిలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కల్పిస్తాయి. లబ్దిదారులను ఎంపిక చేయడంలో 50 శాతం ఎస్సీ, ఎస్టీలకు 40 శాతం మహిళలకు, 3 శాతం వికలాంగులకు రిజర్వేషన్ సౌకర్యాన్ని కల్పిస్తారు.

**Annapurna Yojana-1999, మార్చి:** పెన్షన్ అందుబాటు లేని వృద్ధులకు నెలకు 10 కేజీల ఆహార పదార్థాలను ఉచితంగా పంపిణీ చేసే కార్యక్రమం.

**Anthyodaya Anna Yojana (AAY) డిసెంబర్ 25, 2000:** ఇది పేదవారికి ఆహార భద్రత కల్పించే పథకం. ఈ పథకంలో పేదరిక రేఖ దిగువన ఉన్న కుటుంబాల వారికి బియ్యం ₹3 కేజీల చొప్పున లేదా గోధుమలు ₹2 కేజీల చొప్పున ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా అందజేస్తారు.
2002, ఏప్రిల్ 1 నుంచి ఆహారధాన్యాలు 25 కేజీల నుంచి 35 కేజీలకు పెంచారు.

**Prime Minister Gramodaya Yojana (PMGY)-2000-01:** గ్రామీణ ప్రాంతాలకు మౌలిక సౌకర్యాలు కల్పించే కార్యక్రమం. గ్రామీణాభివృద్ధికి ప్రాధాన్యత కలిగిన ఆరోగ్యం, తాగునీరు, గృహవసతి, ప్రాథమిక విద్య, గ్రామీణ రోడ్లు మొదలైన ఐదు అంశాలను అభివృద్ధి చేసే కేంద్ర ప్రభుత్వ పథకం.

**Prime Minister Gram Sadak Yojana (PMGSY)-2000, డిసెంబర్ 25:** ఇది గ్రామీణ ప్రాంతాలకు పక్కా రోడ్లు నిర్మించే కార్యక్రమం. సాధారణంగా 500 జనాభా మించిన అన్ని గ్రామాలను రహదారులతో అనుసంధానం చేయాలి. కొండ ప్రాంతాలు, ఎడారి ప్రాంతాలు, గిరిజన ప్రాంతాల్లో 250 జనాభా మించిన గ్రామాలకు కూడా రోడ్లను అనుసంధానం చేయడానికి కేంద్రం నిధులతో ఏర్పాటు చేసిన కార్యక్రమం.

**Sampoorna Grameen Rojgar Yojana (SGRY)- ..................................**
ఇప్పటికే అమలవుతున్న Employment Assurance Scheme (EAS), Jawahar Gram Samridhi Yojana (JGSY)లను మిళితం చేసి SGRYని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో రెండు ముఖ్యాంశాలు ఉన్నాయి. 1) అదరపు వేతన ఉపాధి కల్పించడం 2) ఆహార భద్రత కల్పించడం. వీటికి కావల్సిన నిధులను 75:25 నిష్పత్తిలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు భరిస్తాయి. SGRYని 2006, ఫిబ్రవరి 2 నుంచి National Rural

SAKSHI

Employment Guarantee Schemeలో భాగంగా అమలు చేయడం జరుగుతుంది

**Valmiki Ambedkar Awas Yojana (VAMBAY)-2001, డిసెంబర్:** పట్టణ ప్రాంత మురికివాడల్లో నివసించే పేదవారికి గృహాలు, సామూహిక మరుగుదొడ్లు నిర్మించే కార్యక్రమం. వీటిని 'నిర్మల్ భారత అభియాన్'లో భాగంగా దీన్ని అమలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమం ద్వారా పట్టణ ప్రాంతాల్లో ఆరోగ్యవంతమైన పర్యావరణాన్ని కల్పించడం ముఖ్య లక్ష్యం.

**Shiksha Sahayog Yojana (SSY)-2001, డిసెంబర్ 1:** పేదరిక రేఖ దిగువన నివసిస్తున్న పిల్లలకు విద్యావకాశాలు కల్పించే నిమిత్తం స్కాలర్‌షిప్‌లు అందించే కార్యక్రమం. 'జనశ్రీ బీమా యోజన' పథకం పరిధిలోకి వచ్చే కుటుంబాల్లోని ఇద్దరు పిల్లలకు 9వ తరగతి నుంచి 12వ తరగతి వరకు 4 సంవత్సరాల పాటు ఈ స్కాలర్‌షిప్‌లను అందజేస్తారు.

## 10వ పంచవర్ష ప్రణాళిక (2002-2007)

1991 నుంచి అమలు చేసిన ఆర్థిక సంస్కరణల కారణంగా జాతీయాదాయం వృద్ధిరేటు 8, 9 పంచవర్ష ప్రణాళికల్లో ఎక్కువగా ఉండి, వేగంగా అభివృద్ధి చెందుతున్న పది దేశాల్లో మన దేశానికి స్థానం కల్పించాయి. జన నాణ్యత కొలమానాలైన జీవితకాలం 65 సంవత్సరాలకు, అక్షరాస్యత 65 శాతానికి పెరిగి, జనాభా వృద్ధి రేటు 2 శాతం కంటే తక్కువగా ఉండటం, పేదరిక రేఖ దిగువ జనాభా 26 శాతానికి తగ్గడం (NSSO ప్రకారం) సాధించిన ప్రగతిని సూచిస్తున్నాయి.

పెరుగుతున్న నిరుద్యోగిత, స్తబ్దంగా ఉన్న శిశుమరణాల రేటు, విద్యుచ్ఛక్తి, తాగునీటి కొరత, వాతావరణ కాలుష్యం, పర్యావరణ క్షీణత, భూగర్భ వనరులు అడుగంటే స్థాయి వినియోగం నిలకడ గల వృద్ధికి సవాలుగా మారాయి. 5 శతాబ్దాల ప్రణాళికబద్ధ కృషిలో సాధించిన విజయాలు, ఎదురైన వైఫల్యాల పరిధిలో 2002లో ఆరంభమైన 10వ ప్రణాళిక వనరుల ప్రణాళికగా కాక 'నూతన అవకాశాలు' కల్పించే సంస్కరణల ప్రణాళికగా రూపొందింది.

10వ ప్రణాళిక 'సమానత్వం, సాంఘిక న్యాయంతో కూడిన అభివృద్ధి, పేదరికం, వ్యవసాయానికి ప్రాధాన్యత' ఇచ్చారు. ఈ ప్రణాళికలో మొత్తం ప్రణాళిక వ్యయం ₹15,25,639 కోట్లు. వీటిలో శక్తి/ఇంధన రంగానికి 27 శాతం, సేవల రంగానికి 26 శాతం, రవాణా, సమాచారానికి 23 శాతం, వ్యవసాయం, నీటిపారుదలకు 20 శాతం, పరిశ్రమలకు 4 శాతంగా కేటాయించారు. 10వ ప్రణాళికలో 8 శాతం వృద్ధిరేటు సాధించాలని లక్ష్యం పెట్టుకోగా సాధించినది 7.8 శాతం మాత్రమే.

**10వ ప్రణాళిక లక్ష్యాలు:**

1. జాతీయాదాయ వృద్ధిరేటు లక్ష్యం – 8 శాతం

SAKSHI

2. వ్యవసాయ రంగం వృద్ధిరేటు లక్ష్యం – 4 శాతం
3. పారిశ్రామిక రంగం వృద్ధిరేటు లక్ష్యం – 8.9 శాతం
4. సేవల రంగం వృద్ధిరేటు లక్ష్యం – 9.4 శాతం
5. జీడీపీలో పొదుపు రేటు లక్ష్యం – 26.8 శాతం
6. జీడీపీలో పెట్టుబడి రేటు లక్ష్యం – 28.4 శాతం
7. ఎక్స్‌పోర్ట్స్ వృద్ధిరేటు లక్ష్యం – 12.4 శాతం
8. ఇంపోర్ట్స్ వృద్ధిరేటు లక్ష్యం – 17.1 శాతం
9. పేదరికాన్ని 2007 నాటికి 5 శాతం పాయింట్లు, 2012 నాటికి 15 శాతం పాయింట్లు తగ్గించడం.
10. 2001–2011 దశాబ్దంలో జనాభా వృద్ధిరేటు 16.2 శాతం తగ్గించడం.
11. 2007 నాటికి అందరికీ సార్వత్రిక ప్రాథమిక విద్య కల్పించడం.
12. అక్షరాస్యతను 75 శాతానికి పెంచడం.
13. శిశు మరణాల రేటు (IMR) 2007 నాటికి 45కి, 2012 నాటికి 28కి తగ్గించడం.
14. ప్రసూతి మరణాల రేటు (MMR) 2007 నాటికి 2కి, 2012 నాటికి 1కి ........................
15. 50 మిలియన్లు (5 కోట్లు) ఉద్యోగాలు కల్పించడం (2007 నాటికి).
15. అడవుల విస్తీర్ణం 2007 నాటికి 25 శాతం, 2012 నాటికి 33 శాతానికి విస్తరింపచేయడం.
16. 2012 నాటికి దేశంలోని గ్రామాలన్నింటికి రక్షిత తాగునీరు అందించడం.
17. 2007 నాటికి దేశంలోని నదులు, 2012 నాటికి గుర్తించిన నీటి వనరుల ఆధారాలన్నింటిని శుద్ధి చేయడం.
18. జీడీపీలో పన్ను నిష్పత్తిని 10.3 శాతానికి పెంచడం.
19. ప్రతి సంవత్సరం సగటున 7.5 బిలియన్ డాలర్ల విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు (FDI)లను సమీకరించడం.
20. సగటు ద్రవ్యోల్బణం రేటు 5 శాతానికి మించకుండా చూడటం.

**10వ ప్రణాళిక సాధించిన ఫలితాలు:**

1. సాధించిన వృద్ధిరేటు – 7.8 శాతం
2. తలసరి ఆదాయ వృద్ధిరేటు – 6.1 శాతం
3. వ్యవసాయరంగం వృద్ధిరేటు – 3.42 శాతం
4. పారిశ్రామిక రంగం వృద్ధిరేటు – 8.7 శాతం
5. సేవా రంగం వృద్ధిరేటు – 9.3 శాతం
6. జీడీపీలో పొదుపు రేటు – 23.3 శాతం
7. జీడీపీలో పెట్టుబడి రేటు – 28.1 శాతం
8. సగటు ద్రవ్యోల్బణ రేటు – 5.02 శాతం

SAKSHI

## ఇండియా విజన్-2020:

ప్రణాళిక సంఘం సభ్యుడైన శ్యాం ప్రసాద్ గుప్తా 'ఇండియా విజన్-2020'ని రూపొందించారు. దీన్ని ప్రణాళిక సంఘం 2003, జనవరి 23న విడుదల చేసింది. ఇది 2020 నాటికి సాధించాల్సిన లక్ష్యాలను గుర్తించింది. దీని లోని ముఖ్యాంశాలు.

1. జీడీపీ వార్షిక వృద్ధిరేటు 2020 నాటికి 9 శాతం చేరాలి.
2. 2020 నాటికి నిరుద్యోగిత, పేదరికం, నిరక్షరాస్యతలను నిర్మూలించాలి.
3. 2020 నాటికి తలసరి ఆదాయాన్ని రెట్టింపు చేయాలి.
4. 6-14 సంవత్సరాల మధ్య వయసు గల పిల్లలు పాఠశాలలో నమోదు కావాలి.
5. పర్యావరణ సమతుల్యం సాధించాలి.
6. వార్షిక ఉద్యోగ కల్పన రేటు 2 శాతం పెంచుతూ, 2020 నాటికి 20 కోట్ల మందికి ఉపాధి అవకాశాలు కల్పించాలి.
7. వ్యవసాయరంగం ఉపాధి కల్పనను 2020 నాటికి 40 శాతానికి తగ్గించాలి.

## Providing Urban Amenities in Rural Areas (PURA)-2004, ఫిబ్రవరి 15:

ఎ.పి.జె. అబ్దుల్ కలాం గారి నమూనాను ఆధారం చేసుకుని గ్రామాలను పటిష్టపరచడానికి, పట్టణాల్లోని సౌకర్యాలను గ్రామాల్లో కల్పించే కార్యక్రమం. PURA Modelలో నాలుగు అంశాలతో కూడినవి.

1) భౌతిక అంశాలు 2) ఆర్థిక అంశాలు 3) విద్య 4) విద్యుచ్ఛక్తి. ఈ మోడల్‌లో మున్సిపాలిటీలను ఎంపిక చేసి దాని చుట్టూ 15 కి.మీ.ల పరిధిలో గల గ్రామాలన్నింటిలో మున్సిపాలిటీ స్థాయి సౌకర్యాలు కల్పించాలి. 15-20 గ్రామాలను అనుసంధానం చేసే రోడ్లు నిర్మించాలి. ప్రతి 5-7 కి.మీ. వ్యవధిలో ఒక రింగ్‌రోడ్, ఒక పాఠశాల, ఒక ఉన్నత విద్యా కేంద్రం, ఒక హాస్పటల్ ఏర్పాటు చేయాలి. 2020 నాటికి సంపూర్ణ గ్రామీణాభివృద్ధి సాధించాలనేది దీని లక్ష్యం.

- 2003 సంవత్సరంలో జనాభా స్థిరీకరణ నిధి Population Stabilisation Fund (PSF)ని 100 కోట్లతో ప్రారంభించారు. దీని లక్ష్యం 2045 వరకు జనాభాను నియంత్రించడం.

- 2003, ఏప్రిల్‌లో Price Stabilisation Fund Scheme (PSFS)ను ఏర్పాటు చేశారు. ఇది 4 పంటలను వర్తించే పథకం. అవి 1) టీ 2) కాఫీ 3) టొబాకో 4) రబ్బర్. ఈ పంటల ధరల్లో ఒడిదుడుకులను తట్టుకోవడానికి ధరల స్థిరీకరణ నిధి పథకం ఏర్పాటు చేశారు.

- 2004లో National Commission on Farmers (NCF)ను రైతుల సమస్యల అధ్యయనానికి ఏర్పాటు చేశారు.

SAKSHI

- 2004లో National Food for Work Programme (NFWP) ఏర్పాటు చేశారు. (Food for Work Programme (FWP)-1977-78లో ప్రారంభించారు.)

**Jawaharlal Nehru National Urban Renewal Mission (JNNURM)-2005, డిసెంబర్ 3:** దేశంలో పట్టణ ప్రాంతాల్లో అవస్థాపన సౌకర్యాలు కల్పించే కార్యక్రమం. దేశంలోని ఎంపిక చేయబడిన 63 పట్టణాల్లో 2005 నుంచి 2012 (7 సంవత్సరాల)లోపు పేదవారికి, గృహ వసతి కల్పించడం, వారికి కనీస వసతులు కల్పించే పట్టణ పేద ప్రజల జీవన ప్రమాణాన్ని పెంచే కార్యక్రమం.

**Bhasath Nirman Yojana (BNY)-2005, డిసెంబర్ 16:** గ్రామీణ అవస్థాపన సౌకర్యాలను మెరుగుపరచడం ఈ కార్యక్రమం ముఖ్యోద్దేశం. 6 అంశాలను మెరుగుపరచడం వల్ల వృద్ధిని సాధించడం. దీని కాల పరిమితిని 4 సంవత్సరాలు (2005–09)లుగా నిర్ణయించారు. ఆరు అంశాలను గుర్తించి, వాటి కోసం ₹1,74,000 కోట్లు కేటాయించారు. ఆరు అంశాలు.

1) సాగునీరు 2) తాగునీరు 3) రవాణా–రోడ్లు 4) గృహవసతి 5) విద్యుత్ 6) గ్రామీణ సమాచారం (టెలిఫోన్)

ఈ అంశాలు గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి చేయాలి.

**National Rural Employment Guarantee Scheme (NREGS)-2006, ఫిబ్రవరి 2:**

**జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం:** 2005, సెప్టెంబర్ 7న NREG చట్టం చేయబడినది. ఇది 2006, అక్టోబర్ 2 నుంచి అమలవుతుంది. దీన్ని ఆంధ్రప్రదేశ్‌లోని అనంతపూర్ జిల్లాలోని బండ్లపల్లిలో మొదటగా 2006, అక్టోబర్ 2న ప్రారంభించారు. NREGPలో 'సంపూర్ణ గ్రామీణ రోజ్‌గార్ యోజన (SGRY), 'జాతీయ పనికి ఆహార పథకం' (NFWP) అంతర్భాగంగా అమలు చేయబడుతున్నాయి. దీన్ని ప్రారంభంలో 200 జిల్లాల్లో ప్రారంభించారు. ప్రస్తుతం అన్ని జిల్లాలకు విస్తరించారు. NREGPని గ్రామీణాభివృద్ధి శాఖ అమలు చేస్తుంది.

ఈ పథకంలో నైపుణ్యం లేని శ్రామికులకు వేతన ఉపాధిని కల్పించడం ద్వారా గ్రామీణ సామాజిక ఆస్తులను అభివృద్ధి చేస్తారు. రాష్ట్రాలు గుర్తించబడిన శ్రామికులకు ఒక సంవత్సరంలో కనీసం 100 రోజులు వేతన ఉపాధి కల్పించాలి. లేదా సగం రోజులు వేతనం హామీగా చెల్లించాలి. ఎందుకంటే NREGP అనేది దేశంలోనే చట్టబద్ధత కలిగిన ఏకైక పథకం. ఆ పథకానికి కేంద్ర, రాష్ట్రాలు 90:10 నిష్పత్తిలో నిధులు అందజేస్తాయి. అయితే పథకం అమలు బాధ్యత రాష్ట్ర ప్రభుత్వాలదే. ప్రస్తుతం ఇది రాష్ట్రంలో 22 జిల్లాల్లో అమలవుతుంది (హైదరాబాద్ తప్ప).

SAKSHI

## 11వ పంచవర్ష ప్రణాళిక (2007-12)

ప్రస్తుతం దేశంలో 11వ పంచవర్ష ప్రణాళిక అమలవుతుంది. ఇది 2007, ఏప్రిల్ 1న ప్రారంభమైంది. ప్రణాళిక సంఘం 11వ ప్రణాళిక ముసాయిదా పత్రాన్ని 2006, అక్టోబర్ 19న ప్రతిపాదించినది. డిసెంబర్ 1, 2006న జాతీయాభివృద్ధి మండలి (ఎన్‌డీసీ) అంగీకరించింది. దీన్ని డిసెంబర్ 19, 2007న ఎన్‌డీసీ ఆమోదించింది.

11వ పంచవర్ష ప్రణాళిక 'సత్వర ప్రగతి, సమ్మిళిత వృద్ధి' (Faster and Inclusive Growth) లక్ష్యంగా ప్రారంభమైంది. ఈ ప్రణాళిక నూతన దృష్టితో సత్వర వృద్ధికై విశాల పరిధి ఉన్న పథకాల ద్వారా సాధించాలని నిర్ణయించింది. ఈ ప్రణాళిక ముందున్న 27 జాతీయ స్థాయి లక్ష్యాలను స్థూలంగా ఆరు అంశాలుగా పేర్కొనడం జరిగింది. అవి 1) ఆదాయం, పేదరికం 2) ఆరోగ్యం 3) విద్య 4) మౌలిక సౌకర్యాలు 5) మహిళలు, పిల్లలు 6) పర్యావరణం.

### 11 ప్రణాళిక లక్ష్యాలు:

1. వృద్ధిరేటు లక్ష్యం (జీడీపీలో) – 9 శాతం
2. వ్యవసాయ రంగం వృద్ధిరేటు లక్ష్యం – 4.1 శాతం
3. పారిశ్రామిక రంగం వృద్ధి రేటు లక్ష్యం – 10.5 శాతం
4. సేవారంగం వృద్ధి రేటు లక్ష్యం – 9.9 శాతం
5. పారిశ్రామిక రంగంలో ఉత్పత్తిని పెంచే లక్ష్యం – 12 శాతం
6. జీడీపీలో పొదుపు రేటు – 32.3 శాతం
7. జీడీపీలో పెట్టుబడి రేటు – 35.1 శాతం
8. 7 కోట్ల మందికి (70 మిలియన్లు) ఉపాధి కల్పించాలి.
9. విద్యావంతుల్లో నిరుద్యోగం 5 శాతం కంటే తక్కువగా ఉండేటట్లు చర్యలు తీసుకోవాలి.
10. 2012 నాటికి పేదరికాన్ని 15 శాతం తగ్గించడం (2017 నాటికి 10 శాతం మించకుండా చూడాలి)
11. 10 సంవత్సరాల్లో తలసరి ఆదాయాన్ని రెట్టింపు చేయాలి.
12. అక్షరాస్యత రేటును 80 శాతానికి పెంచాలి.
13. అటవీ విస్తీర్ణం 30 శాతానికి పెంచాలి.
14. శిశు మరణాల రేటును 28కి తగ్గించాలి.
15. ప్రసూతి మరణాల రేటును ప్రతి 1000 ప్రసూతులకు 1కి తగ్గించాలి.
16. మొత్తం సంతాన సాఫల్యత రేటును 2.1కి తగ్గించాలి.
17. 2009 నాటికి అందరికీ స్వచ్ఛమైన తాగునీరు అందించాలి.
18. సర్వశిక్షా అభియాన్ పథకం కింద 100 శాతం బాలబాలికలను నమోదు చేయడం.
19. 2003-04లో ప్రాథమిక విద్య అభ్యసించే వారిలోని డ్రాప్‌అవుట్స్ రేట్ 52.2 శాతం. దీన్ని, 2011-12

SAKSHI

నాటికి 20 శాతానికి తగ్గించాలి.

20. స్త్రీ, పురుషుల మధ్య అక్షరాస్యత వ్యత్యాసాన్ని 10 శాతం కంటే తక్కువకు తగ్గించాలి.
21. 2009 నాటికి ప్రతి గ్రామానికి దారిద్ర్య రేఖ దిగువన ఉన్న అన్ని కుటుంబాలకు విద్యుత్ సౌకర్యాన్ని కల్పించడం.
22. 2007 నాటికి అన్ని గ్రామాలకు టెలిఫోన్ సౌకర్యం కల్పించడం.
23. 2012 నాటికి బ్రాడ్‌బాండ్ సౌకర్యాన్ని కల్పిండచం.
24. 2009 నాటికి 1000 మంది, ఆపైన జనాభా ఉన్న నివాస స్థలాలకు, 500 జనాభా కలిగిన గిరిజన, కొండ ప్రాంతాలకు రోడ్ల సౌకర్యాలు కల్పించడం.
25. 2012 నాటికి అందరికి ఇండ్ల స్థలాలు, 2016-17 నాటికి గ్రామాల్లో పేదలందరికి గృహ నిర్మాణానికి తోడ్పాటు అందించాలి.
26. 2011-12 నాటికి స్త్రీ, పురుష నిష్పత్తి 935 నుంచి 2016-17 నాటికి 950కి పెంచడం.
27. ప్రభుత్వ పథకాల లబ్ధిదారుల్లో 33 శాతం మహిళలు, బాలికలు ఉండాలి.
28. 2016-17 నాటికి ఇంధనాల సామర్థ్యాన్ని 20 శాతానికి పెంచడం.
29. 2011-12 నాటికి అన్ని నదీజలాల కాలుష్యం తొలగింపు, పట్టణ ప్రాంతాల్లోని వృధా నీటి సక్రమ వినియోగం.
30. 2009 నాటికి అందరికి సురక్షిత తాగునీరును అందించాలి.
31. 2011-12 నాటికి చాలా వరకు అన్ని పట్టణాల్లో WHO నిర్దేశించిన రీతిలో వాయు కాలుష్య రహిత పరిస్థితులు కల్పించడం.
32. 2017 నాటికి శక్తి రంగంలో సామర్థ్యాన్ని 20 శాతం పాయింట్లు పెంచాలి.

### 11 పంచవర్ష ప్రణాళిక వ్యయం:

ఈ ప్రణాళిక మొత్తం అంచనా వ్యయం/కేటాయింపు ₹36,44,718 కోట్లు. ఇందులో కేంద్ర ప్రభుత్వ వ్యయం ₹21,56,571 కోట్లు కాగా రాష్ట్రాల వ్యయం ₹14,88,147 కోట్లు. అంటే కేంద్ర ప్రణాళిక వాటా – 59.2 శాతం, రాష్ట్రాల వాటా – 40.8 శాతం.

### వివిధ రంగాల మధ్య కేటాయింపులు:

1. సాంఘిక సేవలు – 30.3 శాతం
2. శక్తి/ఇంధనం – 23.4 శాతం
3. వ్యవసాయం/నీటిపారుదల – 18.5 శాతం
4. రవాణా, సమాచారం – 18.3 శాతం
5. పరిశ్రమలు – 4.2 శాతం
6. సాంకేతిక విజ్ఞానం, పర్యావరణం – 2.4 శాతం

SAKSHI

7. సాధారణ ఆర్థిక సేవలు - 1.7 శాతం
8. ఇతర సాధారణ సేవలు - 1.2 శాతం

**నోట్:** సాంఘిక సేవలో భాగమైన 'విద్య'కు 9.5 శాతం (3,47,338 కోట్లు) కేటాయించారు. అందుకే ఈ ప్రణాళికను 'విద్యా ప్రణాళిక' అని పేర్కొంటారు.

**11వ ప్రణాళిక ఫలితాలు:**

2007-08 వృద్ధిరేటు - 9 శాతం

2008-09 వృద్ధిరేటు - 6.7 శాతం

2009-10 వృద్ధిరేటు - 8 శాతం

2010-11 వృద్ధిరేటు - 8.6 శాతం

SAKSHI